రీ సర్వే,గృహ నిర్మాణాల కాలనీల్లో మౌలిక వసతులు వేగవంతంచేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలో రీసర్వే వేగవంతం చేయాలని, జాతీయ రహదారుల భూసేకరణ, గృహ నిర్మాణాల వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రీ సర్వే, ఇంటి స్థలాలు, హౌసింగ్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ అనుబంధ శాఖల అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంబంధిత కార్యదర్శులతో అమరావతి నుండి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి జెసి డి కె బాలాజీ సంబంధిత జిల్లా అధికారులతో హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై జిల్లాలో చేపడుతున్న భూహక్కు భూ రక్ష రీసర్వే లో రెండవ ఫేజ్ గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్, పెక్షరైజేషన్ డి ఎల్ ఆర్ పబ్లిష్ చేయడం హక్కు పత్రాలు అందజేయడం వంటివి సకాలంలో పూర్తి అయ్యేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. మొదటి ఫేజ్ కింద రీ సర్వే ప్రక్రియ పూర్తి అయిన వాటికి రాళ్ళు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. స్పందన అర్జీలపై సకాలంలో స్పందించి రియాండ్ ఎస్. ఎల్.ఎకు వెళ్లకుండా అర్థవంతమైన పరిష్కారం అర్జీదారులకు చూపాలని, రెవెన్యూ అంశాలు మరింత జాగ్రత్తగా పరిశీలన, త్వరిత గతిన అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కరించాలని ఈ అంశం ఉన్నత స్థాయిలో సమీక్షిస్తున్నారని అన్నారు. వ్యవసాయశాఖ కు సంబంధించి 90 శాతం ఈ కేవైసి మరియు పరి ధాన్య సేకరణ 92 శాతం నమోదు పూర్తి చేసి రాష్ట్రంలో మొదటి స్థానం లో ఉన్నామని అన్నారు. సూపర్ చెక్ విధానంలో తాశీల్దార్లు, ఆర్డీఓ లు, అగ్రికల్చర్ అధికారులు తనిఖీ చేపట్టాలన్నారు. హార్టికల్చర్, ఏపిఎంఐపి అధికారులు కూడా లక్ష్యాల మేరకు శత శాతం అందిపుచ్చుకోవాలి అని అన్నారు. పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాల మేరకు సకాలంలో పూర్తి చేసేలా వివిధ స్టేజిల్లో ఉన్నవాటిని పూర్తి చేసే దిశగా వేగం తెచ్చేలా, స్టేజ్ వారీగా పురోగతి ఉండాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణాలకు ఎస్.హెచ్.జి.ల ద్వారా అదనపు రుణం లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కేటగిరీ 3 లేఅవుట్లలో మౌలిక వసతులు తాగు నీటి కొళాయిలు ఏర్పాటు, విద్యుత్తు కనెక్షన్, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యంత ప్రాధాన్యత పనులకు అనుమతులు ఇచ్చిన వాటిలో పనులు వివిధ దశలలో ఉన్నవాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డీ వెంకటేశ్వర్లు, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి జయరాజ్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ, జిల్లా మత్స్య శాఖ అధికారి చాంద్ భాషా, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని బేరివారి మండపం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో బీజేపీని అధికారంలోకి తెచ్చే విధంగా సంఘాటితంగా బలోపేతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార మీడియా ప్రతినిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, నియోజకవర్గ కో-కన్వీనర్ వేలూగాలం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమ, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, పట్టణ అధ్యక్షులు గరికిపాటి రమేష్, రేణిగుంట మండల పార్టీ అధ్యక్షులు ధర్మారెడ్డి బొబ్బిలి రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు కునాటి నాగరాజు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు వేదం కృష్ణయ్య, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బీటీ బాలాజీ, జిల్లా సెక్రటరీ చంద్రయ్య, చిలకా రంగయ్య, కుప్పి ప్రసాద్, సొట్టా సుకుమార్, కొండేటి గోపాల్, కోటేటి అయ్యప్ప, చెందు రాయల్, ప్రభుత్వ, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు

విశాలాంధ్ర - గూడూరు : పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కిరణ్ కుమార్ కు సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏబీవీపీ జిల్లా కార్యదర్శి సత్యుడు చిన్న మాట్లాడుతూ ఇటీవలే ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిశాయని, ప్రభుత్వం కళాశాలలకు సెలవులు ప్రకటించిందన్నారు. అయితే పట్టణంలోని నారాయణ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం సిలబస్ బోధిస్తోందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. విద్యాశాఖాధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. నిబంధనలకువిరుద్ధంగా వ్యవహరిస్తున్న నారాయణ కళాశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ప్రాధాన్యం

వేసవిలో నిరంతరాయ విద్యుత్ సరఫరా - విద్యుత్ సమస్యలపై 1912కు కాల్ చేయండి

సమీక్షా సమావేశంలో సిఎండి కె. సంతోష రావు సూచన

విశాలాంధ్ర- తిరుపతి : ఏపిఎస్ పిడిసిఎల్ పరిధిలో వినియోగదారులకు మెరుగైన సేవలందించడంతోపాటు వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేసేందుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు అధికారులకు సూచించారు. ఏపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం సంస్థ పరిధిలోని చీఫ్ ఇంజనీర్లు, జనరల్ మేనేజర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కు దరఖాస్తు చేసిన వెంటనే సర్వీసులను మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసులను సకాలంలో మంజూరు చేయని అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సంబంధించి కాలిపోయిన నియంత్రికలను వేసవి తీవ్రత దృష్ట్యా పంటలకు నష్టం వాటిల్లకుండా తక్షణం మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పగటిపూట 9 గంటల విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ వ్యవస్థను పటిష్టపరచడం చేయడంద్వారా వినియోగదారులకు మెరుగైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. సంస్థ పరిధిలో పేదలకు పోయిన విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. సంస్థ పరిధిలోని కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల పరిధిలో విద్యుత్ పంపిణీ నష్టాలు ఎక్కువగా ఉన్న ఫీడర్లను గుర్తించి, నష్టాలను తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారులకు మరింత మెరుగైన, సత్వర సేవలందించేందుకు వీలుగా అధునాతన సాంకేతికతతో కాల్ సెంటర్ ను ఆధునీకరించడం జరిగిందని, విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912కు కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. నూతన పంథాలో సమీక్ష: ఏపిఎస్పిడిసిఎల్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని సంస్థ సిఎండి కె. సంతోష రావు నూతన పంథాలో నిర్వహించారు. కార్పొరేట్ కార్యాలయం నుంచి చీఫ్ జనరల్ మేనేజర్లు తమ విభాగానికి సంబంధించిన వివరాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా, ఐదు జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లు తమ జిల్లాలకు సంబంధించిన వివరాలను ప్రజెంటేషన్ రూపంలో వెల్లడించారు. సంస్థ పరిధిలో వివిధ అంశాలపై సీఎండీ క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో లోటుపాట్లు, వాటిని అధిగమించేందుకు అవసరమైన సలహాలు, సూచనలను సిఎండి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్కమ్ డైరెక్టర్ (టెక్నికల్ %ఐ%హెచ్ఆర్ డి) ఎన్.వి.ఎస్. సుబ్బరాజు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె. శివప్రసాద రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, వి. సురేష్, డి.వి. చలపతి, పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్య, వై. లక్ష్మీ నరసయ్య, విజయకుమార్ రెడ్డి, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, జాయింట్ సెక్రటరీ ఎ. రాధా జయశ్రీ, ఓఎస్ డి శ్రీనివాసులు, జనరల్ మేనేజర్లు విజయ్ రాజు, జానకి రామ్, బాలకృష్ణ రెడ్డి, ఆదిశేషయ్య, మురళి, శారద, పద్మ, రమణ దేవి, శోభ వాలెంటీనా, రవి, భాస్కర్ రెడ్డి, సురేంద్రరావు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు కృష్ణా రెడ్డి, వెంకటసుబ్బయ్య, ఉమాపతి, సురేంద్ర, మునిశంకరయ్య, 5 జిల్లాల నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడంలో యాజమాన్యం

- ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండించిన భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ)

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి పంచాయతీలో గల రిత్వా అపార్ట్మెంట్ నందు పనిచేస్తున్న 150 మందికి పైగా భవన నిర్మాణ కార్మికులు నివాసముంటున్న ఇల్లు అగ్నికి ఆహుతి అయినాయి వారిని భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధి బృందం సందర్శించి వారితో మాట్లాడటం జరిగింది ప్రతినిధి బృందంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీరాములు -ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి -ఏఐటీయూసీ చంద్రగిరి నియోజకవర్గ నాయకులు ముద్దుకృష్ణ -శ్రీనివాసులు -వెంకటేష్ వెళ్లి వారితో చర్చించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తిరుపతి- తిరుపతి పరిసర ప్రాంతాల్లో పెద్ద పెద్ద అపార్ట్మెంట్లు -భవంతుల నిర్మాణం జరుగుతోందని ఈ నిర్మాణాల్లో పనిచేయటానికి ప్రకాశం జిల్లా ఇతర జిల్లాల నుండి భవన నిర్మాణ కార్మికులను తీసుకువచ్చి పని చేయించుకుని వారి శ్రమ దోపిడీ చేస్తున్నారని వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యాలు పూర్తిగా విఫలమవుతున్నాయని వారు విమర్శించారురిత్వా అపార్ట్మెంట్లో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులు సుమారు 150 మందికి పైగా పూరిపాకల్లో నివాసం ఉంటున్నారు గ్యాస్ లీడా కరెంటు షార్ట్ సర్క్యూట్ వలన ఇల్లు పూర్తిగా కాలిపోవడం జరిగింది వారిని ఆదుకోవాల్సిన మేస్త్రీలు కాంట్రాక్టర్లు యాజమాన్యం ఇప్పటివరకు వారికి ఎలాంటి సహాయ చర్యలు చేపట్టలేదు. ప్రభుత్వం కూడా బయటివారు కదా వీరికి ఎలాంటి అండదండలు లేవని వారి నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతున్నది. రేవెన్యుండి మూడు రోజులుపాటు ప్రభుత్వ సెలవులు .వీరిని పట్టించుకునే పరిస్థితి లేదు. కనుక స్థానిక పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ గారు స్పందించి యుద్ధ ప్రాతిపదిక మీద వారికి సహాయక చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఏఐటీయూసీ నాయకత్వంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు

ఎంఎఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ కు రూ. 50వేల విరాళం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పాటి మండి లో మొహమ్మద్ ఫరూద్దీన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా వెయ్యిమందికి దీరలు, లుంగీలు నెల్లూరు కార్పొరేషన్ వైస్ పర్సన్ దేవసేనమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవసేనమ్మ మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి మగ్బూమ్ తన తండ్రి పేరు మీద సేవా సంస్థ ను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. సంస్థ సేవలకు మెచ్చి గత సంవత్సరం ఇదే వేదికపై యాభై వేల రూపాయలను ప్రతి సంవత్సరం పివన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున అందిస్తామని చెప్పిన విధంగా యాభై వేల రూపాయలను సంస్థ అధ్యక్షుడు మగ్బూమ్ కు అందించినట్లు తెలిపారు. దర్గా వెల్ఫేర్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ మగ్బూమ్ నిత్యం వారి తండ్రి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారని వారికి ఆ దేవుడు చల్లగా చూడాలని అన్నారు. సభాధ్యక్షుడు మొహమ్మద్ అన్వర్ మాట్లాడుతూ ఎమ్ఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం కల్పిస్తున్న తమ్ముడు మగ్బూమ్ కు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈద్గా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు షబ్బీర్ మాట్లాడుతూ నిరుపేద, నిరాశ్రయులకు అండగా మొహమ్మద్ ఫరూద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆవిర్భవించిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్.కాలేషా మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లి తండ్రుల రుణం తీర్చుకొనేలా కుమారుడు పనిచేసే విధంగా చేయాలని ... మగ్బూమ్ ... నటువంటిదన్నారు. వారి రుణం తీర్చుకోవడం కోసం ఓ సంస్థను స్థాపించి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. వైసీపీ యువ నాయకులు షేక్ సిద్దా మాట్లాడుతూ మగ్బూమ్ ఖాన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మరో వైపు రాజకీయాలలో రాణిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని, అల్లాహ్ దయ వల్ల ఇంకా ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు. సంస్థ అధ్యక్షులు మగ్బూమ్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో పండుగను పురస్కరించుకుని ముందుగానే మహిళలకు చీరలు మగవారికి లుంగీలు ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్న తమ అమూల్యమైన సలహాలు ఆశీస్సులను అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు ముఖ్యంగా నేటి ఈ కార్యక్రమంలో తమ వంతు సహకారం అందిస్తూ యాభై వేల రూపాయలను మా ట్రస్ట్ కు ఇచ్చి మమ్మల్ని ఇంకా ఎక్కువ సేవ చేసే విధంగా ప్రోత్సాహాన్ని అందించిన స్వర్గీయ కార్పొరేషన్ వైస్ పర్సన్ పొనకా దేవసేనమ్మ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ కార్పొరేషన్ వైస్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, షేక్. రియాజ్ అహ్మద్, మొహమ్మద్ అన్వర్ బిషా, మొహమ్మద్ మగ్బూమ్, ఈద్గా యూత్ షబ్బీర్, అర్షద్, వైసీపీ నాయకులు కాలేషా, షేక్.హబీబ్, యస్దాని, బాబు, జమీర్, కబీర్, సందాని బాషా, కరిముల్లా, గయాజ్, గోల్డెన్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

పొనకా దంపతులను కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని కరుణాల వీధికి చెందిన వైకాపా సేవ పొనక శివకుమార్ రెడ్డి నివాసానికి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికైన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేరుకుని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వైస్ చైర్పర్సన్ పొనక దేవసేనమ్మ, శివకుమార్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై వారితో కొద్దిసేపు చర్చించారు. అనంతరం ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి పొనక దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని వారికి అందించారు. అలాగే ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కూడా శివకుమార్ రెడ్డి, దేవసేనమ్మ కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్వత రెడ్డి రానా ప్రమోద్, రామ్మోహన్ రెడ్డి, అజయ్ కుమార్, దయాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అల్లు అర్జున్ అభిమానులు

విశాలాంధ్ర - గూడూరు : ఈ నెల 8వ తేదీన అల్లు అర్జున్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆల్ ఇండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం జెడ్పీ హైస్కూల్ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం అన్నదానం, శనివారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బన్నీ, శివ, శివగణేష్, మణికంఠ, సుమంత్, హర్ష, వెంకీ, వినీత్, పూర్ణ, గంగాధర్, అఖిలేష్ పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్య కళా ప్రదర్శనలు

విశాలాంధ్ర - గూడూరు : శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకుని శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం చిన్నారుల నృత్య, నాటక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గూడూరు పట్టణంలోని కోనేటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శ్రీ రామ నవమి, వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు శ్రీ శివలీల భరత నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో నృత్య, నాటక ప్రదర్శనలు నిర్వహించారు. బుధవారం రాత్రి దేవస్థానం ఆవరణలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో సీత రామ చరితం శ్రీ సీత రామ చరితం శ్రీ సీతారామ కళ్యాణం నృత్య నాటక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. నృత్య గురువు పిండి మల్లిక నేతృత్వంలో చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. చిన్నారులు చేసిన నృత్య, నాటక ప్రదర్శనలను గూడూరు ప్రజలు తిలకించి చిన్నారులకు శిక్షణ ఇస్తున్న నృత్య గురువు మల్లికను అభినందించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న చైర్మన్ తాళ్లూరి శ్రీనివాసులను, సభ్యులను, జె. నవీన్ ను అభినందించి చిన్నారులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. చిన్నారుల తొలిరోజు నిర్వహించిన ప్రదర్శనలను తిలకించిన శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ శిద్దారెడ్డి ఇంద్రసేనమ్మ శ్రీ శివలీల భరత నాట్య కళాక్షేత్రం ప్రోత్సాహక మెట్లాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు కట్టా మురళీ కృష్ణ చేతుల మీదుగా ప్రోత్సాహక మెట్లాన్ని నృత్య గురువు పిండి మల్లిక-వెంకయ్యకు అందించారు.

గంగా ప్రసాద్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగా ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. అనంతరం సునీల్ కుమార్ మాట్లాడుతూ గంగాప్రసాద్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. అనంతరం చిల్లకూరు మండలం పెంచలకోన ఆలయ మాజీ చైర్మన్ తానంకి నానాజీ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు గంగా ప్రసాద్ కు ఘనంగా శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిమి శ్రీనివాసులు, చెంచురామయ్య, వెంకటేశ్వర్లు రాజు, గుండాల లీలావతి, మట్టం శ్రావణి, అల్లీ హుస్సేన్, సద్దాం హుస్సేన్, పెద్దిశెట్టి శ్రీనివాసులు, నిమ్మలపాటి మణి, నెమ్మలూరు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అప్పు చెల్లించలేదని మహిళలను వివస్త్రను చేయడం అమానవీయం

-టీడీపీ మహిళా నేత చక్రాల ఉష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అప్పు చెల్లించలేదనే సాకుతో మహిళను వివస్త్రను చేసి దాడి చేయడం అమానవీయమని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు చక్రాల ఉష ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని గురువారం తెలుగు మహిళలతో కలసి చక్రాల ఉష పరామర్శించారు. ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ... సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం చాటగొట్ల పంచాయతీ వడ్డిపాళెం కు చెందిన అంకమ్మ కుమార్తె లక్ష్మీ అనే మహిళ అదే పంచాయతీకి చెందిన వైసీపీ నేత ప్రభాకర్ అనే వ్యక్తి దగ్గర రూ. 10వేలు అప్పు తీసుకుందన్నారు. అప్పు చెల్లించడానికి ఈ నెల 1వ తేదీన వాటర్ ప్లాంటు వద్దకు రావాలని ప్రభాకర్ కబురు పంపడంతో లక్ష్మి తన తల్లి అంకమ్మ, అక్క అనసూయమ్మ తోడుగా తీసుకెళ్లిందన్నారు. అప్పు చెల్లింపు విషయంలో అనవసరంగా మాట్లాడటంతో అక్క అనసూయమ్మ జోక్యం చేసుకుందన్నారు. ఇందుకు ఆగ్రహించిన ప్రభాకర అధికార మదంతో అనసూయమ్మను వివస్త్రను చేసి దాడి చేశారన్నారు. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన అనసూయమ్మ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. పోలీసులు కూడా న్యాయం చేయక పోవడంతో బాధితురాలు బిల్లా చేయాల్సి వచ్చిందన్నారు. జగన్ పాలనలో ఎలాంటి దారుణాలు జరుగుతున్నాయో ఈ సంఘటన ఒక ఉదాహరణ మాత్రమే అన్నారు.

రాష్ట్రంలో అవినీతి పాలన

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 22 కేజీ ల గంజాయి - నాలుగేళ్లలో జగన్ రెడ్డి మద్యం దోపిడి రూ. 41 వేల కోట్లు

"కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతుంది, మానవ సంబంధాలు ధ్వంసం

టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జి.నరసింహ యాదవ్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : రాష్ట్రంలో అవినీతి పాలన హెచ్చరిల్లిందని, దీనికి నిదర్శనం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 22 కేజీల గంజాయి దొరకడమేనని టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు జి నరసింహ యాదవ్ అన్నారు. గురువారం శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు జి.నరసింహ యాదవ్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 22 కేజీల గంజాయి దొరకడం చూస్తుంటే మన రాష్ట్రం ఏటుపోతుందో అందరికి తెలుస్తుందన్నారు. నాలుగేళ్లలో జగన్ రెడ్డి మద్యం దోపిడీ రూ. 41 వేల కోట్లు అని తెలిపారు. "కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతుందని, మానవ సంబంధాలు ధ్వంసమై పోతున్నాయని, అందుకే టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తామని, మద్యాన్ని 5 స్టార్ హొటల్స్ కి మాత్రమే పరిమితం చేస్తామని తెలిపారు. 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో జగన్ పాపిష్ మద్య నిషేధం చేస్తే ఓటు అడుగుతానని అన్నారని, నాలు మద్యపాన నిషేధం అన్న జగన్ రెడ్డి నేడు అక్రమ సంపాదన కోసం మాట తప్పి మడం తిప్పి తన బినామీల చేత నాసిరకం మద్యం తయారు చేయించి ప్రజల ధన, మాన, ప్రాణాల్ని హరిస్తున్నాడని ఆరోపించారు. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే నేషనల్, ఇంటర్నేషనల్ మద్యం బ్రాండ్లు రద్దు చేసి, తన బినామీలు, వైసీపీ నేతలకు చెందిన డిస్టిలరీల్లో తయారైన నాసిరకం మద్యం విక్రయించి వేల కోట్లు దండుకుంటున్నారు. నాసిరకం మద్యం తాగిన వారి నాడీ వ్యవస్థ దెబ్బతిని తల తిరగడం, శరీరం మొత్తం మెలికలు తిరగడం, వాంతులు, మానసిక గందరగోళానికి గురవ్వ విషపదార్థాలు ఉన్నట్లు చెన్నైలోని ఎస్జీఎస్ ల్యాబ్ పరీక్షల్లో వెల్లడైందన్నారు. నాసిరకం మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచుతున్నారని, మద్యం మత్తులో అత్యాచారాలు, గ్యాంగ్ రేప్ లు, హత్యలు పెరిగాయని చెప్పారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా లోక్సభ సభ్యులకు ఇచ్చిన సమాధానం ప్రకారం మహిళలపై 52 వేల నేరాలు జరిగాయని అన్నారు. మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ లేనందున అనేక అక్రమాలు జరుగుతున్నాయన్నారు... వేల కోట్ల ఆదాయం రూ.28 వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్కు మళ్లిస్తున్నారని, దీనికి తోడు మద్యం డిస్టిలరీల కమీషన్లలో మరో రూ.13,500 కోట్లు... మొత్తం కలిపి రూ.41,500 కోట్లు తాడేపల్లి ప్యాలెస్ దోచుకున్నదని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో 1 జూన్ 2019 నుంచి మార్చి 2023 వరకు రూ. 94,240 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ప్రభుత్వ లెక్కల్లో చూపారు. కానీ ప్రభుత్వ లెక్కల్లో చూపని మద్యం అమ్మకాలు కలిపి వాస్తవంగా రూ.1,22,000 కోట్లు విలువ కలిగిన మద్యం అమ్మారన్నారు. మద్యం పై ఎక్సైజ్ డ్యూటీ ద్వారా 2019-20 నుంచి 2022-23 వరకు నాలుగేళ్లలో మరో రూ.49 వేల కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. మద్యంపై వచ్చే ఆదాయాన్ని 15 ఏళ్లకు తాకట్టు పెట్టి ఇప్పటికే రూ.33 వేల కోట్లు అప్పులు బ్యాంకుల నుంచి బాబులను కుదువ పెట్టారని, మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి పందుబాబుల సంపాదనంతా లాక్కుంటున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మద్యంషాపులు 2,934, మద్యం మాల్స్ 300 మొత్తం కలిపి 3,234 నడుస్తున్నాయి. వీటితో పాటు బెల్ట్ షాపులు 3 లక్షలు పైగా వైసీపీ నేతలు నడుపుతున్నారు. నాలుగేళ్లలో జగన్ రెడ్డి దండుకున్న కమీషన్ రూ.41 వేల కోట్లుగా తెలిపారు. మద్యం కొనుగోలు, అమ్మకాలలో ముఖ్యమంత్రి రూ.41 వేల కోట్ల కమీషన్లు కొట్టేశారన్నారు. గ్రామాలలో బెల్ట్ జుకు ఒక వైన్ షాపులో మద్యం అమ్మకాలు ఒక లక్ష రూపాయలు, పట్టణాల్లో రూ. 3 లక్షలు, నగరాల్లో రూ. 5 లక్షల రూపాయలకు తగ్గకుండా అమ్మ గుతున్నాయని ఒక సర్వేలో తేలిందన్నారు. ఈ వివరాల ప్రకారం ఒక్కొక్క మద్యం షాపు ద్వారా సరాసరి ఒక రోజుకు ఒక షాపు 3 లక్షలు రూపాయలు విలువ గల మద్యం విక్రయిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 2,934 షాపుల ద్వారా ఒక ఏడాది విక్రయాల విలువ రూ 31,687 కోట్లుగా ఉంటున్నారు. మద్యం విక్రయాల్లో కొట్టేసిన కమీషన్ రూ. 28 వేల కోట్లు, రోజు మద్యం విక్రయం విలువ: రూ.3లక్షలు x 2,934షాపులు= రూ. 88.02 కోట్లు, ఒకనెల మద్యం విక్రయ విలువ: రూ. 88.02%x%30 రోజులు= రూ.2,640.6 కోట్లు, ఒక ఏడాది మద్యం విక్రయ విలువ: రూ.2,640. 6%x%12 నెలలు= రూ.31,687.2 కోట్లుగా చెప్పారు. ఏడాదికి క్షేత్రస్థాయిలో మద్యం విక్రయాల విలువ రూ.31 వేల కోట్లకు పైగా వుంటున్నది. కానీ ప్రభుత్వం చూపుతున్న విక్రయాల విలువ మాత్రం సరాసరి రూ.24 వేల కోట్లు అని, వాస్తవ విక్రయాలకు, ప్రభుత్వం చూపుతున్న విక్రయాలకు మధ్య తేడా ఏడాదికి రూ.7 వేల కోట్ల వరకు ఉన్నది. ఈ మిగులు ఏడాదికి రూ.7 వేల కోట్లు లెక్కన నాలుగేళ్లలో రూ.28 వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కొట్టేస్తోంది. అందుకోసమే నగదు రూపంలో మాత్రమే విక్రయాలు చేస్తున్నారని అన్నారు. డిజిటల్ పేమెంట్స్ అన్ని షాపుల్లో పెట్టలేదు. రోడ్డు పక్కన కూరగాయల షాపుల్లో, చిరుతిండి సోదాలు అమ్ముకునే వారు కూడా గూగుల్పే, ఫోన్పేతో డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారని చెప్పారు. కానీ ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మాత్రం డిజిటల్ చెల్లింపులు స్వీకరించకుండా కేవలం నగదు లావాదేవీలే ఎందుకు పరిమితం చేసిందన్నారు. జగన్ రెడ్డి జే బ్రాండ్స్ విక్రయిస్తూ మరో వైపు డిజిటల్ చెల్లింపులు స్వీకరించకుండా జీఎస్టీ టాక్సులు ఎగ్గొట్టి ట్రెజరీ అమ్మకాల్లో గోల్ మాల్ ద్వారా ఏడాదికి రూ.7 వేల కోట్లు, నాలుగేళ్లలో రూ.28 వేల కోట్లు జగన్ రెడ్డి ఇంటికి డబ్బు బస్తాలు చేరాయని చెప్పారు. మద్యం కొనుగోళ్లలో డిస్టిలరీల నుంచి కొట్టేస్తున్న కమీషన్ రూ.13,500 కోట్లుగా ఉందన్నారు. టీడీపీ హయాంలో డిస్టిలరీల నుంచి ఒక క్వార్టర్ మద్యం బాటిల్ ను రూ. 7.30 కి కొంటే నేడు వైసీపీ ప్రభుత్వం సరాసరి రూ.33 కి కొంటోందని, అంటే రూ.25.70 అదనంగా పెంచిందని చెప్పారు. 1 జూన్ 2019 నుంచి మార్చి 2023 వరకు 10,94, 82,680 కేసులు ఐఎంఎల్ మద్యం కొనుగోలు చేశారని, ఒక కేసులో 48 క్వార్టర్ల మద్యం ఉంటుంది. అంటే 10.94 కోట్ల కేసులు, 48 క్వార్టర్లు లెక్కన 525 కోట్ల క్వార్టర్లు ఐఎంఎల్ మద్యం కొనుగోలు చేశారని అన్నారు. ఒక క్వార్టర్ పై జగన్ రెడ్డి కమీషన్ రూ.25.70 కాగా, మొత్తం 525,51,65,184 కోట్ల క్వార్టర్లు రూ.25.70ను లెక్కిస్తే రూ.13,526 కోట్లు ఐఎంఎల్ కొనుగోళ్లలోనే నాలుగేళ్లలో జగన్ రెడ్డి కమీషన్లు కొట్టేశారని తెలిపారు. మద్యం కొనుగోళ్లలో కమీషన్ ద్వారా రూ.13,500 కోట్లు, మద్యం అమ్మకాల్లో గోల్ మాల్ ద్వారా మరో రూ.28 వేల కోట్లు మొత్తం రూ.41,500 కోట్లు కమీషన్ జగన్ రెడ్డి ఇంటికి చేరింది. అందుకే మద్యనిషేధం మ్యానిఫెస్టో హామీపై మాట తప్పి మడమ తిప్పారని ఆరోపించారు. విషపూరిత మద్యంపై, మైబైల్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోకపోవడం లేదని, వైసీపీని ఓడిస్తేనే మహిళల మంగళ్యాలు మంటకలవకుండా నిలబడతాయి. మహిళలపై హత్యలు, అత్యాచారాలు అరికట్టబడతాయి. విషపూరిత మద్యం బారి నుంచి భర్తల, బిడ్డల ఆరోగ్యాలు రక్షింపబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాఫియా వివృంభిస్తూ చెలరేగిపోతోంది. దేశంలో ఏమూలన గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఏపీలో ఉంటున్నాయని, ఈ డ్రగ్స్ మాఫియాకు కొలికాన వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి, గంజాయి మాఫియాకు ఎమ్మెల్సీ... అంతబాబులకు నాయకత్వం వహిస్తున్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ ను హత్య చేసి డోర్ డెలివరీ చేశారు. అయినా అతన్ని పార్టీ నుంచి జగన్ రెడ్డి తొలగించలేదని తెలిపారు. ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్, బెంగళూరు, కేరళ సహ పలు ప్రాంతాల్లో పట్టుబడిన గంజాయి ఏపీ నుండే ఎగుమతి అయినట్లు అక్కడి పోలీసులు గుర్తించారన్నారు. ఒక్క గంజాయే కాదు, హెరాయిన్, కొకైన్, గంజాయి వంటి భయంకర మత్తు పదార్థాల మాఫియా రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగిపోతోందన్నారు. మన రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం, గంజాయి, నాటు సారా వల్లే మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు పెరిగిపోతున్నాయి. 2019 2021 వరకు మూడేళ్లలో మహిళలపై నేరాలకు సంబంధించి 52,587 కేసులు నమోదయ్యాయి 3,372 అత్యాచారాలు జరిగాయని పార్లమెంట్ సాక్షిగా కేంద్రం తెలిపిందన్నారు. తాడేపల్లి సీఎం ఇంటి సమీపంలోని గంజాయి మత్తులో ఓ ఉన్మాది అంధ బాలికపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేశాడని తెలిపారు. బీహార్ లో మద్యపాన నిష ధం విధించిన తర్వాత ఒక్క సంవత్సరం గణాంకాలు పరిశీలిస్తే మహిళలపై అత్యాచారాలు, రోడ్డు ప్రమాదాలు, హత్యలు, దోపిడీలు గణనీయంగా 16 శాతం తగ్గాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్య దర్శి గుమిడిపూడి దసరధరామి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకయ్య నాయుడు, తిరుపతి పార్లమెంట్ యస్ టి సెల్ అధ్యక్షులు సుబ్బయ్య, బత్తిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, రమేష్, ఢిల్లీ బాబు, ఉమేష్, వెంకటేష్ చౌదరి, దానంనాయుడు, వెంకటేశ్వర్లు ముప్పల, శ్రీను, భాస్కర్ రెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాలలో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటీ, రామచంద్రాపురం, దక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

వార్డులలో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం

విశాలాంధ్ర - పుంగనూరు : పట్టణంలోని 9 10 11 12 వార్డులలో నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్రానికి ఇదేమి కర్మ అంటూ ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది వాటిలలో టిడిపి నాయకులకు స్థానిక ప్రజలు అడుగడుగున ఘన స్వాగతం పలికారు ప్రజలు వారి వారి సమస్యలను టిడిపి నాయకులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు వైయస్సార్ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి వార్డులలో ఏ ఒక్క అభివృద్ధి చేపట్టలేదని పేర్కొన్నారు ముఖ్యంగా వైసిపి నాయకులు సామాన్యుల పై దాడులు చేయడంతో పాటు వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు ప్రజలు వారి వారి సమస్యల పట్ల సోషల్ మీడియాలో మాట్లాడితే చాలు అప్పటికప్పుడే వారి అక్రమ కేసులు బనాయించి ప్రజలను తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని తెలియజేశారు మరియు ముఖ్యంగా రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు మైనార్టీలపై అధిక సంఖ్యలో వైఎస్సార్ పార్టీ నాయకులు దాడులు చేయడంతో పాటు మైనార్టీలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడం కోసమే రాష్ట్రానికి ఇదేమి కర్మ అంటూ ప్రజలకు వెళ్తూ ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటా వివరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు మైనార్టీ ఉపాధ్యక్షులు సద్దాం నాయకులు సి వి రెడ్డి కుమార్ నూరుల్లా షామీర్ నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ



విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు :-పులిచెర్ల తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం చిత్తూరు ఆర్డీవో రేణుక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. భూ సర్వే ను వేగవంతం చేయాలని సూచించారు. కార్యాలయ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అమర్నాథ్, ఆర్ఐ దొరస్వామి,మండల సర్వేయర్ మార్కండేయులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషనర్



విశాలాంధ్ర -చిత్తూరు : నగరంలోని సంతపేట పీఎస్సీ నగరపాలక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను గురువారం నగర కమిషనర్ జె అరుణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకొని, నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు

నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం



విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం గురువారం నగరపాలక కార్యాలయంలో జరిగింది. నగర మేయర్ ఎస్. అముద, కమిషనర్ జె అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, ఆర్.జీ శ్రీకాంత్, సి.శోభ, బి. పూర్ణచంద్ర రావు, ఎ.జి.సహదేవన్ పాల్గొన్నారు. సమావేశంలో పలు అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. ప్రధానంగా వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా బోరు మోటర్ల కొనుగోలు, పైప్లైన్ లీకేజీల మరమ్మతులు చేయడానికి అవసరమైన మెటీరియల్ కొనుగోలు, ప్రధాన రహదారులపై ప్రవేశ తోరణాన్ని ఏర్పాటు చేయడానికి, నీరు తగ్గిన ప్రాంతాల్లో బోరుబావులను డ్రిల్ చేయడానికి అమృత్- 2.0 పతకము కింద మంజూరైన ప్రొవైడింగ్ సెవరేజ్ నెట్వర్క్, అగుమెంటేషన్ ఆఫ్ వాటర్ సప్లై స్కీం, ప్రొవైడింగ్ వాటర్ సప్లై టు వీకర్ సెక్షన్ ప్రాజెక్టులకు సంబంధించి డిపిఆర్ తయారు చేయడానికి కమిటీ ఆమోదం ముద్ర వేసింది. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మి, ఎంహెచ్వో డా. లోకేష్, ఏసీపీ రామకృష్ణుడు, సీఎంఎం గోపి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



పల్లి వద్దకే వైద్యాధికారులు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని చారాల పంచాయతీలో వైఎస్ఆర్ క్లినిక్ నందు సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసుకున్న తర్వాత ఎంపీపీ స్కూల్ నందు ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం గురించి సమావేశంలో ప్రభుత్వ వైద్యశాల చైర్మన్ కళ్యాణ్ భరత్ మాట్లాడుతూ గ్రామాల్లోకి ఆరోగ్య వైద్యాధికారులను పంపడం అనేది మన ముఖ్యమంత్రి కే సాధ్యమని పేదలను దృష్టిలో పెట్టుకొని ఇంటివద్దె వైద్యం అందేలా ఆయన తెలిపారుప్రభుత్వం వారు చేపట్టారు అని అన్నారు పేదలకు మెరుగైన వైద్యం అంతేలే ఆరోగ్యశ్రీ అన్ని రకాల వ్యాధులకు వర్తించేలా పేదల ఆరోగ్యం బాగుండాలని ఈ పథకం చేపట్టారు గ్రామాల్లో 104 102 108 వాహనాలు అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారని ఈ ఘనత మన ప్రభుత్వం చేపట్టిందని ఆయన అన్నారుఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పవన్ కుమార్ నవీన్ తేజ్ రాయల్ సర్పంచ్ రవి ఎంపీటీసీ మునెమ్మ వీఆర్వో మోహన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సులోచన వైద్య సిబ్బంది సుధాకర్ రమణ మరియు సూపర్వైజర్లు రాజు ఖలీల్ భాషా బహుద్దీన్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

కార్వేటినగరం తహసీల్దార్‌గా రఫీక్ అహ్మద్



విశాలాంధ్ర కార్వేటినగరం: నూతన తహసీల్దార్ గా రఫీక్ అహ్మద్ గురువారం పదవీబాధ్యతలను స్వీకరించారు. గతంలో అన్నమయ్య జిల్లా రాయచోటీ తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్వేటినగరం వచ్చినట్లు పేర్కొన్నారు. కార్వేటి నగరం ఇన్చార్జి తహసీల్దార్గా వెదురుకుప్పం మండల తహసీల్దార్ పుల్లారెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ మాట్లాడుతూ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ రెవిన్యూ సమస్యలతో పాటు రైతులకు, విద్యార్థులకు కావాల్సిన ధృవ పత్రాలను తక్షణమే మంజూరు చేయాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన తప్పనిసరన్నారు. ఈ క్రమంలో భాగంగా తహసీల్దార్ రఫీక్ అహ్మద్ ను సిబ్బంది ఘనంగా సన్మానించారు.

బిజెపి ప్రభుత్వానికి రాహుల్ గాంధీ అంటే భయం పట్టుకుంది

విశాలాంధ్ర - కుప్పం : ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పై అనర్హత వేటును నిరసిస్తూ కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీ సి సి కార్య నిర్వాహక అధ్యక్షులు జంగా గౌతం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలు పాటించకుండా కేవలం ప్రతిపక్ష నేతల పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి చేటు అని, లలిత్ మోడీ, నీరవ్ మోడీ వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి విదేశాలకి పారిపోయారు అలాంటి వారిని శిక్షించకుండా కళ్ళు మూసుకున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీని వేధించడం హేయ మని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఉండకూడదనుకునే నేటి పాలకుల తీరు హేయమని బిజెపి పదే పదే రాహుల్ గాంధీని నిలువరించాలని చూడటం వారి భయాన్ని తెలుపుతుందన్నారు. పార్లమెంట్లో రాహుల్ గాంధీ ప్రశ్నలకు జవాబు చెప్పలేక బిజెపి ప్రభుత్వం ఆయన్ను ఇబ్బందికి గురిచేస్తున్నారని, రాహుల్ పై మొన్న అరెస్ట్ వారెంటు జారీ చేయగా, నిన్న పార్లమెంట్ నుండి అనర్హత వేటు వేయటం బిజెపి నైతిక పతనాన్ని సూచిస్తుందని, రాహుల్ గాంధీను ఎన్నిరకాలుగా ఇబ్బందులకు గురిచేసిన ఆయన ప్రజల పక్షాన్న తన పోరాటాన్ని కొనసాగిస్తారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసిసి అధ్యక్షుడు డాక్టర్ బి.ఆర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ నేతలు బాబు వెంకటరమణ, బాబు మురుగేష్, డీకే చంద్రశేఖర్ పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మాత్యులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తెలిపారు. గురువారం మూడవ విడత వై ఎస్ ఆర్ ఆసరా మూడవ విడత లబ్ది పంపిణీలో భాగంగా పులిచెర్ల మండల పరిధిలోని 963 సంఘాలకు 8444 లబ్ధిదారులకు రూ.11.75 కోట్లు సంబంధించిన మెగా చెక్కులను పంపిణీకి సంబంధించి ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో మంత్రి వర్యులు, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్, టిటిడి పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ లతో కలసి పంపిణీకి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భగనుల శాఖమాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వై.యస్. ఆసరా పథకంఅమలుచేస్తూగత సార్వత్రిక ఎన్నికల నాటికి స్వయం సహాయక సంఘాల మహిళలు సంఘాల ద్వారా పొందిన అప్పులో నిల్వ ఉన్న ఋణాలను నాలుగు విడతలలో చెల్లిస్తానని తన ఎన్నికల పాదయాత్ర లో ఇచ్చిన హామీ మేరకు గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు వై.యస్.ఆర్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నా రనన్నారు. వై. యస్.ఆర్ ఆసరా క్రింద జిల్లాలో 3 విడతలలో మొత్తం రూ.974 కోట్లు చెల్లించడం జరిగిందని తెలిపారు. కరోనా కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఏర్పడిన ఇచ్చిన హామీ మేరకు 98.44 శాతం అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలకు అందజేస్తూ వారి అభ్యున్నతికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి 2 లక్షల పై చిలుకు కోట్ల రూపాయలు అందించడం జరిగింద న్నారు. పించన్ లకు సంబంధించి ఇచ్చిన మాట మేరకు అవ్వా ,తాతలకు రూ.2,750 లు అందజేయడం జరుగుతున్నదని, ఈ మొత్తాన్ని రూ. 3 వేలుకు పెంచడం జరుగుతుందన్నారు. కుల, మత, పార్టీ, ప్రాంతాలకతీతంగా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ ల ద్వారా పూర్తి పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదన్నారు. పెద్ద ఎత్తున ఇళ్ళ పట్టాలను అందజేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, రాష్ట్రం మొత్తం మీద 31 లక్షల ఇళ్ళ పట్టాల పంపిణీకి చర్యలు చేపట్టామని, ఇందులో భాగంగా 20 లక్షల ఇళ్ళ మంజూరు చేయడం జరిగిందన్నారు. నవరత్నాల పథకాల అమలులో భాగంగా తల్లిదండ్రులకు విద్య భారం కాకూడదని అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యతో పాటు వైద్య రంగంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందించడం జరుగుతున్నదని తెలిపారు. పరిపాలనా సౌలభ్యం కొరకు మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల ఇంటి ముంగిటికె అందజేసే విధంగా గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారని తెలిపారు.

సంక్షేమ ప్రభుత్వానికి వృద్ధులు బ్రహ్మరథం పడుతున్నారు

-డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం: సంక్షేమ పథకాలతో పేదల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వృద్ధులు, పేదలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మండల కేంద్రంలోని తూర్పువీధి, రాజావీధి, సంపతీ వీధి, గుండుగురుస్వామివీధి, చిన్ననగర్ వీధిలలో 5వ రోజు గురువారం సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీపీ లత, మండల కన్వీనర్ శేఖర్రాజు ఆధ్వర్యంలో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలపై ఆరా తీశారు. అలాగే సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు వల్లెమ్మ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకడి, కాళ్లు లేని కొడుకుతో, వేద్దాప్యంతో జీవిస్తున్నాము, అలాంటి మాకు మా పెద్దకొడుకు జగన్మోహన్రెడ్డి నా ఇంటికి వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్న వడ్డీ, వైఎస్సార్ పింఛన్, వైఎస్సార్ చేయూత పథకాలతో రూ.3.22 లక్షలు అంధించి ఆర్థిక భరోసా కల్పించిన వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ఎప్పుడూ రుణపడి ఉంటామని ఆనందాన్ని వ్యక్తం చేసింది. దీంతో మంత్రి ఆమెను అభినందించారు.అదేవిధంగా తూర్పు వీధికి చెందిన శ్రీధర్ వర్మ మాట్లాడుతూ సంస్థానాధీశుల తురువాత రాణిమహల్కు పూర్వ వైభవం కల్పించేది వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. అనంతరం కాసతోట వీధికి చెందిన మునిలక్ష్మి మాట్లాడుతూ 6 దశాబ్దాల కాలంగా పరిష్కరించని సమస్యను పరిష్కరించి, ఇంటి పట్టాలు ఇప్పించారు. అలాగే ఇండ్లపై వెళ్లుతున్న విద్యుత్ తీగలను తొలగించారు. ప్రచారానికి వచ్చినప్పుడు పట్టాలు ఇస్తే ఓట్లు వేస్తానని చెప్పాను అయితే ఇచ్చిన మాట ప్రకారం అందిగింది ఇచ్చి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వానికి ఎప్పుడు రుణపడి ఉంటాం అన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది. రాక్షస మనస్తత్వం కలిగిన టీడీపీ నాయకులు వచ్చి చెప్పే మాయ మాటలను నమ్మకండని గుర్తు చేశారు.అనంతరం కాసాతోట వీధికి చెందిన తిలకమ్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు, నాకు రూ.18.750లు రెండు సార్లు ఇచ్చి ఆదుకున్న జగనే నా పెద్ద కొడుకు, ఆయన వెంటే మా కుటుంబం అన్నారు. తల్లి కిడ్నీవ్యాధితో బాధపడుతూ, కరోనా మహమ్మారితో వణికి పోతున్న సమయంలో నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ చేసి అండగా నిలిచిన జగనన్నకు ఎప్పుడు రుణపడి ఉంటామని సుజాత అన్నారు, అనంతరం భజన గడి వీధికి చెందిన ధనలక్ష్మి మాట్లాడుతూ టీడీపీ ఎంత డబ్బులిచ్చిన, నేను జగనన్నకే ఓటు వేస్తా, ఆయన అందిస్తున్న సంక్షేమాలతోనే జీవనం సాగిస్తున్నా. జగనన్నే మాకు పెద్ద దిక్కు అన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కులము, మతము ఎవ్వరికిపని చేస్తుందంటే ఓటు హక్కులేని వారికి మాత్రమే, ఓటు ఉన్న అవ్వతాతలకు, కులం లేదు, మతం లేదు వారికి తెలిసిందంతా జగన్న నాకొడుకు, జగనన్న నా పెద్దకొడుకు అంటూ సీఎంకు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. ఎన్నికల సమయంలో పగటి వేషగాళ్ళుగా వచ్చే టీడీపీ నాయకులను జగనన్నకు ఎందుకు ఓటు వేయ కూడదని, తలుపు తట్టి పింఛన్లు ఇస్తున్నారని ఓటు వేయడం తప్పా... లేకా ప్రతి సంక్షేమాన్ని మహిళల పెరుతోనే లక్షల రూపాయలు ఇవ్వడం తప్పా..? లేకా విద్యను ప్రోత్సహించడం తప్పా..? ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్య ఇవ్వడం తప్పా..? అని టీడీపీ, జనసేన నాయకులు తల దించుకునేలా ధైర్యంగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.పసుపు కుంకుమ పేరుతో మోసం చేసిన మీ ప్రభుత్వాన్ని ఎలా నమ్మమంటారని కూడా ప్రశ్నించాలని వృద్ధులను, మహిళలను కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటూ తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్న వారిని గుర్తించి రేషన్ ఆర్డులను విభజించి వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జగనన్న ప్రభుత్వంలో ఎవ్వరూ అసంతృప్తితో ఉండ కూడదని, ప్రతి ఇల్లు సంక్షేమాలతో ఆనందంగా ఉండేలా చూడాలన్నారు. తల్లిదండ్రులకు అన్నం పెట్టని వారే టీడీపీ, జనసేన నాయకులను దుయ్యబట్టారు. టీడీపీ, జనసేన యల్లో మీడియాలు పేదల అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నారని చెప్పారు.రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ సుమతి, కోఆప్షన్ మెంబర్ పట ప్రభాకర్రెడ్డి,పట్టణ అధ్యక్షుడు శివప్రకాష్ మొదలియార్, మోహనకుమారి, దనశేఖర్ మొదలియార్, మండల యువత అధ్యక్షుడు దనశేఖర్ యాదవ్. ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, మాజీ ఏఎంసీ చైర్మన్ క్రిష్ణయ్య, శేషాద్రి, చందురాజు, దొరబాబు, ఎంపీడీవో మోహనమురళీ, ఏడీఈ నాగరాజు, హౌసింగ్ ఏఈ యోగమూర్తినాయుడు, ఎంపీటీసీలు, సర్పంచ్లు పలువురు పాల్గొన్నారు.

టిడిపి తోనే అభివృద్ధి సాధ్యం



గంగాధర్ నెల్లూరు - విశాలాంధ్ర: టిడిపి తోనే అభివృద్ధి సాధ్యమని క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమ నాయుడు యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ నాయుడు అన్నారు ఇదేమి కర్మ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు తూగుండ్రం పంచాయతీ పరిధిలో ఇంటింటికి వెళ్లి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి ఇప్పుడు అదే మద్యంపై వచ్చే ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తుందని యువత భవిష్యత్తు పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయిందని వారన్నారు వీళ్ల చేసే అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఈ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే యువతకు భవిష్యత్తు ఉండాలన్న తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఇది సాధ్యమవుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ నియాజ్ ఆలీ బూత్ కన్వీనర్ నీరజాక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



విశాలాంధ్ర - కార్వేటినగరం:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లతబాలాజీ పిలుపునిచ్చారు. గురువారం అన్నూరు సచివాలయం వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వాహనాన్ని ఎంపీపీ లతబాలాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ గ్రామ స్థాయిలో వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో మండల స్థాయిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు మాత్రమే ఉండవనీ జగనన్న ప్రభుత్వం రక్తహీనత లేని సమాజ నిర్మాణానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేందుకు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ తోసుకొచ్చిందన్నారు.104 వాహనం ప్రణాళిక ప్రకారం గ్రామాల్లోకి వెళ్లి మధ్యాహ్నం వరకు ఓపీ నిర్వహించడం జరుగుతుందని, అధ్యాహ్నం అనంతరం దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా బెడ్ రెస్టులో ఉన్న రోగులకు వైద్యసిబ్బంది ఇంటి వద్దకు వెళ్లి వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంపై ఆశావర్కర్లు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, సింగిలి విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, చందురాజు, ఎంపీడీవొ మోహనమురళీ, ఏన్ఎంలు, ఆశావర్కర్లు పలువురు పాల్గొన్నారు.

రాళ్లగంగమాంబ అమ్మవారికి వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం: గుడుపల్లి మండల కేంద్రం లోని ప్రసిద్ధ దేవాలయం శ్రీ ప్రసన్న రాళ్ళ గంగమాంబ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్సీ కే.ఆర్.జే.భరత్ పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కుప్పం నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, సకాలంలో వర్షాలు పడాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని, కుప్పం ప్రజలు, సుఖసంతోషాలతో,అభివృద్ధి పథంలో పయనించేలా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి రథోత్సవము సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతల సహకారంతో హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించారి. హెలికాప్టర్ ద్వారా పూల వర్షం వీక్షించడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ , జడ్పీటీసీ డి.క్రిష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి గోపి ,కుప్పం మండల వైసిపి కన్వీనర్ మురుగేష్ ఎల్,గుడుపల్లి మండల వైసిపి కో కన్వీనర్ రామ్మూర్తి, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం రాత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవ ప్రశాంత్ కుమార్ మిశ్రా వారికి ఘన స్వాగతం లభించింది .జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి, జేసి డి కె బాలాజీ , చిత్తూరు ఎస్. పి . రిశాంత్ రెడ్డి, తిరుపతి అడిషనల్ ఎస్. పి . కులశేఖర్, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గౌరవ వై .వీర్రాజు , ఐదవ ఎడియం కోర్టు గౌ.న్యాయమూర్తి సరిత , ఆర్డీఓ శ్రీకాళహస్తి రామారావు, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, కోర్టు ప్రోటోకాల్ ధనంజయ నాయుడు, తిరుపతి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దినకర్ , సెక్రటరీ హరినాథ్ వైస్ ప్రెసిడెంట్ మురళీమోహన్ , ఇసి మెంబర్ పద్మజ, అసోసియేషన్ పి. ఆర్. ఓ . వెంకటరత్నం, తహసీల్దార్ శివప్రసాద్, తదితరులు వున్నారు.అనంతరం ఏ పి సి జే తిరుమల బయలు దేరి వెళ్లారు. నేటి రాత్రి బస చేసి తేదీ 7 న శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని మధ్యాహ్నం 2.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయము నుండి హైదరాబాదు తిరుగు ప్రయాణం కానున్నారు.

హామీలన్నీ నెరవేర్చిన సీఎం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- చిత్తూరు: ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు. గురువారం గడపగడపకు కార్యక్రమంలో భాగంగా చిత్తూరు నగరంలోని కన్నయ్య నాయుడు కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందాయా లేదా అన్న విషయాలను ఆరాదీశారు. అలాగే గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల సంబంధించి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ప్రస్తావించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్ లు. నగరపాలక సంస్థ అధికారులు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలలో ఫ్యామిలీ డాక్టర్ విధానం



పలమనేరు - విశాలాంధ్ర : రూరల్ మండలంలోని కరిడిమడుగు సచివాలయం నందు ఫ్యామిలీ డాక్టర్ విధానము రాష్ట్ర వ్యాప్తంగా గురువారం లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంలో ప్రజా ప్రతి నిధులు ప్రజలు మధ్య ప్రారంభించి ఇందులో ప్రతి సచివాలయం నెలలో 2 సార్లు ఎఫ్ పి సి జరుగును. ఇందులో డాక్టర్ ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ లాబ్ టెక్నిషిన్ సిహెచ్ఓ ఏయన్ యమ్ డాక్టర్ ఉంటారు. 12 గంటల వరకు ఓ పి అటు తర్వాత గృహ దర్శనము చేసి ఇంటి వద్దనే వైద్యము చేయడం స్కూల్ పిల్లలు ఆరోగ్యం బాలింత సంరక్షణ దీర్ఘ వ్యాధుల నియంత్రణ ఇలా ఆరోగ్య సమస్యలు అన్నిటిని చికిత్స చేయడం అవసరమైన చోట పెద్ద ఆసుపత్రికి రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హంస వేణి,ఎంపీపీ రోజా, జడ్పిటిసి మల్లిక రంగనాథం, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి ,పలమనేరు ఏరియా ఆసుపత్రి కమిటీ చైర్మన్ చెంగా రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, ఎంపీడీఓ విద్యాసాగర్, ఎమ్మార్వో కుప్ప స్వామి,డాక్టర్ మల్లికార్జున రెడ్డి,డాక్టర్ అనౌకి, మండల ఆరోగ్య విస్తారణాధికారి జయశంకర్, వైద్య సిబ్బంది ఆశాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీని రక్షణ కోరిన ప్రేమ జంట



పలమనేరు - విశాలాంధ్ర : పలమనేరు నియోజకవర్గం పరిధిలోని పలమనేరు సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం వద్ద డీఎస్పీని ఓ ప్రేమ జంట రక్షణ కల్పించాలని కోరింది. వారి కథను మేరకు వివరాలు ఇలా...కుప్పం మండల ంలోని పంద్యాలమడుగు గ్రామం వెంకటాచలం కుమార్తె డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న సుహిత చింతలగుంటకు చెందిన కృష్ణమూర్తి కుమారుడు డిగ్రీ పూర్తయిన హరీష్ అనే యువతీ యువకులు మూడు రోజులు ముందు పారిపోయి పెళ్లి చేసుకుని మాకు తల్లిదండ్రుల నుండి రక్షణ కల్పించాలి అంటూ డీఎస్పీని రక్షణ కల్పించాలని వారు కోరారు. ఘటనపై పోలీసుల దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయంపై డీఎస్పీ సుధాకర్ రెడ్డిని వివరణ కోరగా తన దగ్గరకు వచ్చినారు.నేను వీకోట సీఐ ని కలవాలని సూచించారు.

10వ తరగతి పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం

పలమనేరు - విశాలాంధ్ర: పలమనేరు మండలంలో 6 పరీక్షా కేంద్రాలలో 10వ తరగతి రెండవ రోజు హిందీ పరీక్ష జరిగిందనారు. 6 పరీక్షా కేంద్రాలలో 1327 మంది విద్యార్థులకు గాను 1305 మంది విద్యార్థులు గురువారం పరీక్ష వ్రాయడం జరిగిందనారు.అన్ని కేద్రాలలోను విద్యార్థులకు టేబుల్స్ త్రాగు నీటి వసతి లైట్స్ మరియు ఫాన్స్ వంటి సౌకర్యాలు కల్పించడం జరిగిందనారు. విద్యార్థులు అందరూ ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాయడం జరిగిందనారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని మండల విద్యాశాఖాధికారిణి పి. లీలారాణి తెలియజేసినారు.

ఎన్నికల హామీలను అమలు చేసిన సీఎంను చూడలేదు:మంత్రి



విశాలాంధ్ర - రొంపిచెర్ల : ఎన్నికల హామీలను 98. 44% అమలు చేసిన సీఎం ను ఇంతవరకు చూడలేదని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు .ఆయన మూడవ విడత ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పీజీ పూర్తి అవగానే 1978 వ సంవత్సరంలో రాజకీయాల్లోకి వచ్చానని అప్పటినుంచి చూస్తూనే ఉన్నా ఇలాంటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ని చూడలేదని తెలియజేశారు. అప్పట్లో టిడిపి అధ్యక్షుడు మాజీ సీఎం చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత కనీసం 10% హామీల ను కూడా అమలు చేయకుండా వెళ్లిపోయారని తెలిపారు. రాష్ట్రంలో కరోనాతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సంక్షేమ పథకాలను సీఎం అమలు చేశారు. సీఎంగా ఉన్న చంద్రబాబు కుప్పంకు కూడా ఏమీ చేయలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో చంద్రబాబు జిల్లాకు రాకుండా ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. రానున్న ఎన్నికలలో ఏపీకి రాకుండా చంద్రబాబును ప్రజలు తరిమి కొడతారని తెలిపారు. మండలంలో ప్రతి గ్రామానికి తారు రోడ్లు, సిసి రోడ్లు, తాగునీటి ట్యాంకులు, మురికినీటి కాలువ, పనులు చేశామని అన్నారు. అనంతరం రొంపిచర్లలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణ, సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు,, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి రెడ్డేశ్వర్ రెడ్డి ,సింగల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ్ రెడ్డి ,ఎంపీడీవో రాజేంద్ర ,ఏపిఎం బ్రహ్మానంద రెడ్డి ,ఎంపీటీసీలు, నూలు రెడ్డప్ప, విజయ విజయ్ శేకర్ బాబు, రమణమ్మ, సర్పంచులు ,ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, సుధారాణి ,హేమలత ,వైఎస్ఆర్సిపి, నాయకులు చెంచు రెడ్డి, కోట వెంకట రమణ, చలమకోటి లక్ష్మయ్య ,సీఐ ఆశీర్వాదం ,ఎస్సైలు శ్రీనివాస్, హరిప్రసాద్ ,రవి ప్రకాష్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

జనసైనికుల ఆధ్వర్యంలో ఘనంగా నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - కుప్పం : జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలను కుప్పం జనసైనికులు ఘనంగా నిర్వహించారు. జనసేన నేత బి.వి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో కేక్ కట్ చేసి, చాక్లెట్లు వంచిపెట్టారు. నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని స్థానిక శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ను పంపిణీ చేశారు.

జాయింట్ ఖాతా మ్యుటేషన్ కుసంబంధించిన దరఖాస్తులను

గడువులోపు పరిష్కరించాలి

ఏప్రిల్ 30 తేదీ నాటికి సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో ఫేస్ 1 కి సంబంధించిన సర్వే రాళ్ల నాటే ప్రక్రియను ఏప్రిల్ 30 వ తేదీలోపు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కన్ఫెరెన్స్ హాల్ నుండి ఆర్.డి.ఓ. లు, తహశీల్దార్లు, సర్వే అధికా రులతో రీ సర్వే, ఓ.టి.ఎస్., సర్వే రాళ్ల నాటే ప్రక్రియ, మ్యూటేషన్, అసైన్ మెంట్ ల్యాండ్స్ తదితర అంశాలపై వీడియో కన్ఫెరె న్స్ నిర్వ హించారు. ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఎండలు తీవ్రత దృష్ట్యా ఉదయం నుంచే జిల్లాలో రోజు వారి ప్రణాళికలతో సర్వే రాళ్ళ నాటే ప్రక్రియను సంబందిత అధికారులు దృష్టిపెట్టి పూర్తి చేయాలని అన్నారు. సర్వే రాళ్ల సచివాలయం స్టాక్ పాయింట్ నందు అందుబా టులో ఉంటాయని తెలిపారు. వివిధ గ్రామాలలో సర్వే రాళ్ళ సంఖ్య ను బట్టి ఒక్కో రోవర్ కి 3, 4 టీమ్ ల వారీ గా ప్రణాళికలు చేసుకొని పూర్తి చేసేలా ఉండా లని తెలిపారు. తహసిల్దారులందరు సర్వే రాళ్ళ నాటే ప్రక్రియ పై దృష్టి పెట్టి వంద శాతం పురోగతి వచ్చేలా ప్రణాళి కాబద్ధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. రీ సర్వే కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాముఖ్యత ఇస్తూ సమీక్షిస్తున్నారని, లక్ష్యాలను అందిపుచ్చుకుని పని చేయాలని సూచించారు. సర్వే రాళ్ళ నాటే ప్రక్రియలో భాగంగా ఒక్కో రోవర్ కి ఇద్దరు సర్వేయర్లు చొప్పున లేబర్ ను మొబిలైజ్ చేస్తూ ఎక్కువ మంది టీం వర్క్ తో పని చేస్తే సర్వే రాళ్ల నాటే ప్రక్రియ సకాలంలో పూర్తవుతుందని అన్నారు. జాయింట్ ఖాతా మ్యూటేషన్ కు సంబందించిన ధరఖాస్తులను బియాండ్ ఎస్ ఎల్ ఏ కు వెళ్లకుండా గడువులోపు పూర్తి చేయాలని తెలిపారు. ఒన్ టైమ్ సెటిల్ మెంట్ పథకం కు సంబందించి ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసే పనులపై సంబందిత అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. అసైన్మెంట్ ల్యాండ్స్ కు సంబందించిన ఫైల్స్ ను వీలైనంత తొందరగా పూర్తి చేసి ఆలస్యం లేకుండా ఈరోజు సాయంత్రం లోపు జిల్లా కార్య స్థానానికి పంపించా లన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కోదండరామి రెడ్డి, భాస్కర్ నాయుడు, ఏ.డి. సర్వేయర్ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో ఇకపై ప్రతిరోజు చెవి, ముక్కు గొంతు ఓ.పి. వైద్య సేవలు విస్తృతం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) పేషంట్ల సౌకర్యార్థం ఇ.యన్. టి. ఓ.పి. వైద్య "సేవలు విస్తృత పరచటం జరిగిందని, ఈ ఓ.పి. వైద్య సేవలు 05.04.20228వ తేది బుధవారం నుండి" రోజూ అందుబాటులోనికి తేవడం జరిగింది.ఈ ఓ.పి. సేవలు ప్రతి సోమవారం నుండి శనివారం వరకు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల హాస్పిటల్ నందు ఇ.యన్. టి. ఓ.పి. వైద్య సేవలు అందు బాటులోకిఅ తెచ్చారు. ఓ.పి వైద్య సేవలు ఇకపై ప్రతిరోజు (ప్రభుత్వ సెలవు దినములు, ఆదివారములు మినహాయించి) సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 7 గంల నుండి 11 గం!ల వరకు వైద్య సేవలను వినియోగించుకోవాలని మెడికల్ సూపరిటెండెంట్ డా.రామ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఘనంగా చండీయాగం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు పౌర్ణమి సందర్భంగా చండీయాగం చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి సమక్షంలో, కార్యనిర్వహణధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత వైభముగా నిర్వహించుట జరిగినది. ఉభయకర్తలుగా సన్నారెడ్డి రాజగోపాల్ రెడ్డి, శ్రీసిటీ సన్నారెడ్డి రవీంద్ర రెడ్డి మమత వ్యవహరించారు. దేవస్థానము నందు జరుగు నిత్య అన్నదానమునకు డా. ప్రసాద్ అమృతవల్లి దంపతులు తిరుపతి వారు రూ.1,00,000/- లు చెక్కును చైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డి చేతులు మీదుగా కార్య నిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డికి అందజేయుట జరిగినది.ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ్ల చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు బైరిపార్థసారధి రెడ్డి, గోగుల తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

-బార్ అసోసియేషన్ అధ్యక్షులు పున్నేపల్లి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: న్యాయవాదులకు తాను ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నేపల్లి వెంకటాచలపతి చెప్పారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొన్నేపల్లి వెంకటా చలపతి మాట్లాడుతూ... బార్ అసోసియేషన్ లో గ్రంథాలయం ఏర్పాటు, సొంత బార్ అసోసియేషన్ భవన నిర్మాణం కోసం, జిల్లా కోర్టులో సదుపాయాల సౌకర్యం కోసం కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదులకు ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి వారికి అండగా ఉంటానని తెలిపారు. అనంతరం ప్రధాన కార్యదర్శి వీకే రాజేష్ రాయల్, మాజీ అధ్యక్షులు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుమ్మడి శేఖర్, ట్రెజరర్ పి. దుష్యంత్ బాబు, బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి లక్ష్మీపతి రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని దుశ్శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

: మోదుగుల పార్థసారథి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈరోజు సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ గారిని కలవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు మోదుగుల పార్థసారథి మాట్లాడుతూ అర్హులైనటువంటి పేదవారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అదేవిధంగా జగనన్న కాలనీలకు మంజూరైనటువంటి ఇంట్లోకి 1,80,000 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నది కానీ అవి ఏమాత్రం సరిపోదు అందుకని 5 లక్షల రూపాయలు జగనన్న ఇళ్లకు మంజూరు చేయాలని అదేవిధంగా మున్నార్ పోలూరు లో చేనేత కార్మికులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ సమితి కార్యదర్శి ఆనందబాబు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఏ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బయటి వ్యక్తులు పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదు : కలెక్టర్

విశాలాంధ్ర - వడమాలపేట : తిరుపతి జిల్లా, ఏప్రిల్ 06: తిరుపతి జిల్లాలోని వడమాలపేట మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.గురువారం ఉదయం వడమాలపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి వివరాలు తెలుసుకుని జిల్లా కలెక్టర్ ఇన్విజిలేటర్లకు పలు సూచనలు చేసారు. పరీక్షా కేంద్ర ఆవరణంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి వ్యక్తులను ఎవరినీ అనుమతించరాదని చీఫ్ సుపరింటెండెంట్ ను ఆదేశించారు, త్రాగు నీరు ఏర్పాటు, ఎఎన్ఎం ప్రథమ చికిత్స మందులు ఓ ఆర్ ఎస్ స్యాచెట్లు అందుబాటులో ఉంచుకోవడం తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలలో, పరీక్ష కేంద్రంలో పరిశుభ్రత వంటి వాటిని సరిగా అమలు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు అనుమతించరాదని చీఫ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. బాలుర కేంద్రంలో 118 మంది పరీక్షకు ఈ రోజు హాజరయ్యారని, నాడు - నేడు కింద బల్లలు, బోర్డ్ ఇతరములు ఏర్పాటయ్యాయని చీఫ్ సూపరింటెడెంట్ కలెక్టర్ వారికి వివరించారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ డిమాండ్ చేశారు.గురువారం మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక గ్రంథమనేని శివయ్య భవన్ నందు ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ బ్యారర్స్ సమావేశం పుట్టా మహేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిబాబు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల 5వ తేదీ లోపల జీతాలు చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులైసేషన్ చేసి కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ జీఓ 549 ప్రకారం శానిటేషన్ వర్కర్స్ కు జీతాలు చెల్లించాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు.కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఎర్రజెండా ఆధ్వర్యంలో మే 8వ తారీఖున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు కె సి. సుబ్రమణ్యం, నరసింహులు, కాంట్రాక్ట్ కార్మికులు కిషోర్, మునివేలు, సునీల్, వరలక్ష్మి, మీన, మంజుల, హరినాథ్,హరి, ప్రసాద్, కవిత , సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం బసవయ్యపాళెంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి మాట్లాడుతూ... పేదలకు ఇంటి వద్దకే వైద్యం చేర్చాలనే ఆశయంతో ముఖ్యమంత్రి జగన్ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవనాయుదు, డిప్యూటీ డీఎమ్ హెచ్ ఓ డాక్టర్ సుధారాణి, మండల వైద్యాధికారిణి డాక్టర్ తేజేశ్వరి, డాక్టర్ లహరి, డాక్టర్ సాయి పూజ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వానికి మరో చిహ్నం ఆచార్య అంగడి రంగారెడ్డి : ఆచార్య కేయం నాయుడు

విశాలాంధ్ర- తిరుపతి: సమాజంలోని బడుగు, బలహీన వర్గాలకు మానవత్వంతో చేయూతని అందించే మరో రూపం, మరో చిహ్నంగా కనిపించే వ్యక్తి ఆచార్య అంగడి రంగారెడ్డి అని ఆర్థిక శాస్త్రం విశ్రాంత ఆచార్యులు ఆచార్య కేఎం. నాయుడు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆర్థిక శాస్త్ర విభాగం, ఐఐపిఏ తిరుపతి లోకల్ బ్రాంచ్, రాయలసీమ ఎకనమిక్స్ అసోసియేషన్, మహిళా అధ్యయన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఆర్థిక శాస్త్ర సీనియర్ విశ్రాంత ఆచార్యులు ఆచార్య అంగడి రంగారెడ్డి ఆకస్మిక మృతికి సంబంధించి సంతాప సభను మహిళా విద్యా విభాగంలోని సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆచార్య అంగడి రంగారెడ్డి రాయలసీమ ఎకనమిక్ అసోసియేషన్ స్థాపించడానికి ముఖ్య కారకుడని, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ అసోసియేషన్ లో, ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ లో సభ్యులుగా కీలక పాత్ర వహించార న్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ తిరుపతి లోకల్ బ్రాంచ్ ను స్థాపించడంలోనూ ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. వర్సిటీలో చేరినప్పుడు నుంచి ఎంతోమంది విద్యార్థులకు, పరిశోధకులకు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకి తమ వృత్తిలో, తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు ఎన్నో విధాలుగా సూచనలు, సలహాలు అందించాలని వెల్లడించారు. ఆచార్య రంగారెడ్డి ఓ గొప్ప అకాడమీషయన్ గా, మానతావాదిగా, ఆర్థికవేత్తగా, పరిశోధకుడిగా నిరంతరం సదస్సులు, సెమినార్లు అకాడమిక్ అంశాలపైన తన జీవితం మొత్తం కృషి చేశారన్నారు. ఎంతోమంది పరిశోధకులకు, నిరుపేద విద్యార్థులకు అనేక విషయాలలో సహాయ, సహకారాలు అందిస్తూ జాతీయస్థాయి సంస్థలైనటువంటి యుజిసి, ఐసిఎస్ఎస్ఆర్ వంటి ఇతర సంస్థల నుంచి ప్రాజెక్టులను, ఫెలోషిప్ లను వచ్చేలా తన వంతు సహాయ సహకారాలు అందించారని వక్తలు వెల్లడించారు. దేశంలోని దాదాపుగా అన్ని యూనివర్సి టీలలో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో కూడా ఎన్నో విషయవిద్యాలయాల్లో విసిటింగ్ ప్రొఫెసర్ గా వెళ్లి ఎన్నో సెమినార్లు, సింపోజియంలు, సదస్సులలో పాల్గొని అనేక ప్రసంగాలు ఇవ్వడం జరిగిందన్నారు. తిరునల్వేలిలోని మన్మోహిణి సుందనార్ విశ్వవిద్యాలయంలో కార్యనిర్వాహక సభ్యుడిగా, అనేక దక్షిణ భారత విశ్వవిద్యాలయాల డాక్టరల్ చైర్మన్, ఎగ్జామినర్ గా అకడమిక్ అంశాలలో అసాధారణంగా పని చేశారన్నారు. ఆచార్య రంగారెడ్డి "విద్యార్థుల ప్రొఫెసర్ " గా అసాధారణ లక్షణాలను పుణికి పుచ్చుకున్నారని, ఎంతోమంది విద్యార్థులకు ప్రత్యేకమైన గురువుగా నిలిచాడన్నారు. ఎంతో మంది విద్యార్థులను అధ్యయనం, పరిశోధనల వైపు నడిపించేందుకు తన సలహాలు, సూచనలే పని చేశాయన్నారు. ఆయన గౌరవార్థం పేపర్లు, వ్యాసాల స్మారక సంపుటాన్ని తీసుకురావాలని ఈ కార్యక్రమంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆయన ఆత్మకు దేవదేవుడి ఆశీస్సు లతో మనః శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకి దేవుడి ఆశీస్సులతో మంచిగా, ఆరోగ్యంగా ఉండాలని అందరూ కోరుకున్నారు. ప్రత్యేక రాయలసీమ కోసం ఆయన ఎన్నో ప్రాంతాలను తిరిగి కర్నూలు కడప, అనంతపూర్, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలతో కలిపి ప్రత్యేక రాయలసీమ ఏర్పాటుకు కూడా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎంసీ. రెడ్డప్పరెడ్డి, ఆచార్య డి. హిమాచలం, ఆచార్య కే.శాంతకుమారి, ఆచార్య టి. లక్ష్మమ్మ, ఆచార్య డి. కృష్ణమూర్తి, ఆచార్య శమంతకమణి, ఆచార్య బి. రామచంద్రారెడ్డి, ఆచార్య వి. కోదండరామిరెడ్డి, డాక్టర్ కే.రాధిక, డాక్టర్ ఎస్. శివ ప్రసాద్, డాక్టర్ ఆర్. వెంకట మునిరెడ్డి, ఆచార్య బివి, మురళీధర్, డాక్టర్ గుణశేఖర్, డాక్టర్ ఏ. సుదర్శన్ రెడ్డి, డాక్టర్ ఎం. కుమార్ రాజు, డాక్టర్ వి. జగదీశ్వరి, డాక్టర్ శ్రీలత కిషోర్, డాక్టర్ బి. రాజరాజేశ్వరి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు : డాక్టర్ కే.మాధవి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : అందరికీ మంచి వైద్యం ఉచితంగా అందించడానికి ఇంటి వద్దకే ఆరోగ్య సేవలో కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న ఫ్యామిలీ డాక్టర్ అందించే వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు కే మాధవి, డాక్టర్ దివాకర్ లు పల్లె ప్రజలకు వివరించారు. మండలంలోని కాటూరు సచివాలయం పరిధిలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ అందించే వైద్య సేవలు కార్యక్రమాన్ని ఎంపీటీసీ రవి, చిరంజీవులు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు మాట్లాడుతూ మండల కేంద్రానికి పరిమితమైన రోగులకు వైద్య సేవలను, సాధారణ వైద్య సేవలు, వారి గ్రామంలోనే గడపవద్దకే అవసరమైన వైద్య సేవలను అందించాలని ఒక దృఢ సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా అందించే సేవలు, మంచాన ఉన్న రోగుల గృహ దర్శన సేవ,బాలింతల సంరక్షణ సేవలు, ప్రసూతి సంరక్షణ సేవలు, రక్తహీనత పరీక్షలు చికిత్స, సంక్రమిత వ్యాధులకి ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్సలు, చేయుటకు ప్రభుత్వం ద్వారా ఖరీదైన వైద్యం సకాలంలో అందించబడుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, పంచాయతీ కార్యదర్శి మునెమ్మ, సూపర్వైజర్ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎం పద్మావతమ్మ, ఎన్ ఎల్ హెచ్ పి, మమత, ఆశ కార్యకర్త, ఫ్యామిలీ డాక్టర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపుదాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దివ్యాంగ బాలల పట్ల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా... వారిలోని అంతర్లీనంగా ఉన్న బలాన్ని వారికి తెలియజేసే విధంగా తల్లిదండ్రులు, సమాజం వారిని భవిష్యత్ వైపు నడపాలని రాస్ కళాశాల స్పెషల్ ఎడ్యుకేషన్ ఛాత్రోపాధ్యాయులు ఎ.శిరీష, ఎ.ప్రదీప్ కుమార్, ఎం జయప్రకాష్ అన్నారు. శ్రీకాళహస్తి మండలం తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం "స్కూల్ సెన్సిటైజేషన్ ప్రోగ్రాం ఆన్ డిజేబులిటీ కార్యక్రమం" ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులకు దివ్యాంగుల పట్ల వారి ప్రవర్తన, సహాయ సహకారాలు, చేయూతను వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు ఫ్లోరెన్స్ మాట్లాడుతూ... ఆటిజం అనే వ్యాధితో పిల్లలు ఎక్కువగా బాధపడుతున్నారని వీరి సంఖ్య రోజుకి పెరుగుతూ ఉందన్నారు. అటువంటి పిల్లల తల్లిదండ్రులకు ఇటువంటి కార్యక్రమాలు చాలా ఉపయోగంగా ఉంటాయన్నారు. ఇక ప్రజాప్రగతి ట్రస్ట్ డివిజనల్ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా మాత్రమే కాక ప్రజల నుంచి సహాయ సహకారాలు అందించడం వలన వీరి తల్లిదండ్రుల లో మనోధైర్యం నింపిన వారవుతామన్నారు. ఛాత్రోపాధ్యాయులైన ఎ. శిరీష, ఎ. ప్రదీప్ కుమార్, ఎన్. జయప్రకాష్ దివ్యాంగులలో కలిగే వివిధ రకాల ప్రవర్తనలు వారు ఎదుర్కొనే సమస్యలు, పరిష్కారాలపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. ముని కృష్ణయ్య, ఎం.మహదేవ శెట్టి, డాక్టర్ సి. హిమాచలం, పి. మోహన్ బాబు, గోవర్ధనం చెట్టి విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర- తిరుపతి: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఘనంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఆర్కే నాయుడు నాగేంద్రబాబు ఆధ్వర్యంలో టిడిపి చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని గారి తనయుడు పులివర్తి వినీల్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానంతరం ఆర్కే నాయుడు మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం తెలుగుదేశం జెండా పట్టుకుని పేద ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ సమస్య పరిష్కారమే దిశగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గౌరవనీయులు మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో నిత్యం సమస్యల పరిష్కారం వైపు అడుగులేస్తున్న యువ నాయకుడు పులివర్తి వినీల్ అని ఆయన తెలిపారు ఆయన జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఎస్వీ యూనివర్సిటీలో సంబరాలు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు బిసన్న, మహేష్, శివ, రవి, గణేష్, చరణ్, రాజు, రఘు, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

మెరుగైన వైద్య సేవలు అందించడమే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అవగాహన సదస్సులో జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి.

విశాలాంధ్ర- సత్యవేడు: గ్రామీణ నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్కు శ్రీకారం చుట్టినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దాసుకుప్పం పిహెచ్సి ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్పై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవల్ని మరింత మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కుటుంబ డాక్టర్ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి ఒక తెచ్చింది అన్నారు.ఈ విధానం ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.సాధారణ జబ్బు లతో పాటు చిన్నపిల్లలు,గర్భిణీలకు కూడా వైద్య సేవలు అందుతాయన్నారు.అలాగే గ్రామీణ ప్రాం తాల్లో దీర్ఘకాలిక రోగాలతో మంచం పట్టిన రోగులు కూడా వైద్యం అందుతుందన్నారు.ముఖ్యంగా 15 రోజులకు ఒకసారి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.అలాగే క్షేత్రస్థాయిలో వైద్యులు పర్యటించడం వల్ల రోగుల కండిషన్ తెలుసుకొని సరైన వైద్య చికిత్స అందించడానికి వీలు పడుతుందన్నారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 104 వాహనం ద్వారా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్తో రోగులకు వైద్యం అందు తుందన్నారు.ఈ నేపథ్యంలోనే మండలంలో షెడ్యూల్ ప్రకారం 17 సచివాలయ పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ 15 రోజులకు ఒకసారి జరుగుతుందన్నారు.అయితే నిరుపేదల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు.పైగా లక్ష్యం నెరవేరాలంటే ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకారం సమన్వయం అవసరమ న్నారు.దాసుకుప్పం పిహెచ్సి వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో విలేజ్ క్లినికల్ ద్వారా టెలి మేడిసన్, టెలి హబుల్ ద్వారా మెడికల్ ఆఫీసర్ తో పాటు ప్రత్యేక సర్వీసులు అందు బాటులో వస్తాయన్నారు. దీంతోపాటు ఆరోగ్యశ్రీ ఎస్టిటి క్లీనింగ్ స్కేనింగ్, ఫ్యామిలీ ఫిజియో కాన్సెప్ట్ను ఏకైకృతం చేయడానికి ప్రభుత్వం తగు ప్రణాళికలను సిద్ధం చేసే అవకాశాలు ఉందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్తో ద్వారా రతహీనత,గర్భవతులు బాలింతలకు వైద్యం,బీపీ షుగర్ వంటి వైద్య పరీక్షలు చేస్తామన్నారు.దీంతోపాటు ఆరోగ్యశ్రీ పథకంలో ఆపరేషన్ చేసుకొని ఇంటికి తిరిగి వచ్చినా వారి ఆరోగ్య వివరాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. తదనంతరం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్తో 104 వాహనానికి స్థానిక ప్రజాప్రతినిధులు రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ పరిపాలనాధికారి రమణ కుమార్,దాసుకుపం పిహెచ్సి వైద్యులు మురళి కృష్ణ ఎంపిహెచ్ఇఓ వెంకటరమణ,సూపర్వైజర్ నాగజ్యోతి, కృష్ణయ్య, హెల్త్ అసిస్టెంట్ రోజ్లిన్, షణ్ముగం,గ్రామసర్పంచ్ జయ, సచివాలయ కన్వీనర్లు గోవింద్ స్వామి,రాజశేఖర్ రెడ్డి పలువురు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్,ఎంఎల్ హెచ్పిలు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో ఏప్రిల్ ఏడవ తేదీన ప్రారంభం కానున్న జగనన్న మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని స్థానిక మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి కోరారు. సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో నేటి నుంచి ప్రారంభం కానున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై పార్టీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డితో కలిసి నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సత్యవేడు పట్టణంలో 4 సచివాలయ పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభిస్తారన్నారు.ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు,గృహ సారథులు బృందం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న నవరత్నాలు పథకాల లబ్ధి ఏ మేరకు అందిందో తెలుసుకొని సంతృప్తి చెందుతే డోరుకు స్టికర్ అతికిస్తారు అన్నారు.దీంతో పాటు మొబైల్ కు జగనన్న స్టిక్కర్ ని అతికించి కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం మండలంలో 17 సచివాలయ పరిధిలో ఏప్రిల్ 7వ తేదీ నుంచి 20 తేది వరకు కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల సచివాలయ కన్వీనర్ సోమశేఖర్,గ్రామ సర్పంచులు రవి రెడ్డి, శేఖర్, వైఎస్ఆర్సిపి నేతలు సన్నాసయ్య,పునీత్ కుమార్,రాబిన్, పరంధాం,ఎంపీ రవి,టెంకాయలు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ 2024 అసెంబ్లీ ఎన్నికల గెలుపు లక్ష్యం కావాలి

కమ్మవారిపాలెం సర్పంచ్ చిట్టేటి నారాయణ

విశాలాంధ్ర-చిల్లకూరు: మా నమ్మకం జగన్, మా భవిష్యత్ జగన్ తో అనే కార్యక్రమాలకు సంబంధించిన ప్రచార సామగ్రిని గురువారం కడివేడు సచివాలయంలో సచివాలయం కన్వీనర్లు సర్పంచ్ చిట్టేటి నారాయణ, గిద్దలూరు అమూల్య, వెదనపర్తి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రుహసారథులు, గ్రామ వలంటీర్లకు అందచేయడం జరిగింది. చిట్టేటి నారాయణ మాట్లాడుతూ రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికల సమరం ఎంతో దూరంలో లేదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ మరో సారి ముఖ్యమంత్రి ని చేయాలి అన్న ఒకే ఒక్క లక్ష్యం తో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్ అన్న గత నాలుగు సంవత్సరాలుగా పేదలకు అందించిన సంక్షేమ పథకాలు భారతదేశం లోని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికి చేయలేదు ఇక ముందు ఎవ్వరూ చేయబోరు అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కడివేడు యంపిటిసి దర్శిగుంట శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఏఓకు వీడ్కోలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సబ్ కలెక్టర్ కార్యిలయంలో డివిజనల్ పరిపా లన అధికారిగా పని చేస్తున్న బిఆర్ కే శివప్రసాద్ తిరుపతి కలెక్టరే ట్కి బదిలీ అయ్యారు. ఆ స్థానంలో చిల్లకూరు తహసీ ల్దార్గా పనిచేస్తున్న స్వర్ణ నూతన డివిజ నల్ పరిపాలన అధికారిగా నియమి తులయ్యారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏఓ బిఆర్ జెఎస్. ప్రసాద్ ని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of the Hon□ble Senior Civil Judge:: Gudur
I.A.No. 130/2022
O.S. No. 81/2013

Between:
Nanda Gopal .. Petitioner/ Plaintiff
And
1. Nanda Seetharamaiah and 12 Others.. ..Respondents/ Defendants
2. Nanda Bhanu Alias Bhanamma and 4 Others
...Respondents/Proposed Defendants.

To
1. Nanda Bhanu Alias Bhanamma
2. Nanda Anuradha
3. Nanda Surekha
4. Nanda Sudha
5. Nanda Suma alias Sumalatha

Above stated Respondents/ Propo sed defendants Nos.1 to 5 are residents of Kummara Street, Venkatagiri Municipality, Tirupati District.

పైదావా షెడ్యూలు ఆస్తిలో నుండి య.0-12.08 సెంట్లు భూమిని తన బాగంగా కేటాయించమని కోరుతూ వాది దావాను దాఖలుచేయగా దావాలో 2వ ప్రతివాదియైన నందా సుబ్బారావు మరణించినందున అతనికి చట్టబద్ధమైన వారసులుగా మిమ్మలను దావాలో defendants Nos.14 to 18గా చేర్చమనికోరుతూ పైపిటీషన్ దాఖ లుచేయగా గౌరవనీయ కోర్టువారు మీరందరూ పై కోర్టులో తేది: 19-04-2023న ఉదయం 10-30 గంటలకు హాజరై యిఅభ్యం తరములనుతెలుపుకోవలసినదిగావాయిదావేసియున్నారు.

హాజరువానియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

Duppati Nagamohan, B.A.,B.L.,
Advocate for Petitioner/ Plaintiff
Venkatagiri Town, Tirupati District.

In the Court of the Hon□ble Senior Civil Judge:: Gudur
I.A.No. 129/2022
I.A.No. 154/2019
O.S. No. 81/2013

Between:
Nanda Gopal .. Petitioner/ Plaintiff
And
1. Nanda Seetharamaiah and 12 Others.. ..Respondents/ Defendants
2. Nanda Bhanu Alias Bhanamma and 4 Others
...Respondents/Proposed Defendants.

To
1. Nanda Bhanu Alias Bhanamma
2. Nanda Anuradha
3. Nanda Surekha
4. Nanda Sudha
5. Nanda Suma alias Sumalatha

Above stated Respondents/ Propo sed defendants Nos.1 to 5 are residents of Kummara Street, Venkatagiri Municipality, Tirupati District.

పైదావాలో defendants Nos.11 and 12 అయిన యాళ్ల లక్ష్మీకాంతమ్మ మరియు యాళ్ల మాధవయ్యల పేరునకలిగి వెంకటగిరి సబ్ రిజిస్ట్రారువారి ఆఫీసులో డాక్యుమెంట్ నెం.691/2006 కలిగిన రిజిస్టర్ సేల్ డిడ్ తేది: 22-05-2006కు సంబంధించిన original thumb impression registerను కోర్టులో ప్రవేశపెట్టి సాక్ష్యం చెప్పుటకు పూర్వపు నెల్లూరు జిల్లా ప్రస్తుతం తిరుపతి జిల్లా, వెంకగిరి సబ్ రిజిస్ట్రారుకు సాక్షి సమన్లు జారీచేయమని కోరుతూ పిటిషన్ దాఖలుచేయగా అందులో 2వ ప్రతివాదియైన నందా సుబ్బారావు మరణిం చినందున అతనికి చట్టబద్ధమైన వారసులుగా మిమ్మలను I.A.No.159/2019 ఐఏలో respondents/ defendants No.14 to 18గా చేర్చమని కోరుతూ పై పిటిషన్ దాఖలుచేయగా గౌరవనీయ కోర్టువారు మీరందరూ పై కోర్టులో తేది: 19-04-2023న ఉదయం 10-30 గంటలకు హాజరయి అభ్యంతరములను తెలుపుకోవల సినదిగా వాయిదావేసియు న్నారు. హాజరుకానియెడల మీపరోక్షమున తీర్మానించబడును.

Duppati Nagamohan, B.A.,B.L.,
Advocate for Petitioner/ Plaintiff
Venkatagiri Town, Tirupati District.